భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

18, డిసెంబర్ 2025, గురువారం

భారత్ సమాచార్

# ఆదోని రూరల్ బీజేపీ మండల ఉపాధ్యక్షురాలిగా వినీత గుప్తా



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా:** ఆదోని రూరల్ సదాపురం ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు వినీత గుప్తా రూరల్ మండల ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఆమెకు నియామక పత్రం అందజేశారు. బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు ఉషారాజ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. శాసనసభ్యుడు డాక్టర్ పార్థసారధి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో వినీత గుప్తాను ఉపాధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, విస్తరణ కోసం నిరంతరం కృషి చేయాలని ఆమెను ఉత్సాహపరుస్తున్నామని, రూరల్ విభాగం కార్యకలాపాలకు ఆమె నాయకత్వం ఉపయోగపడుతుందని మండల అధ్యక్షులు పేర్కొన్నారు. వినీత గుప్తాకు నేతలు బహిరంగంగా అభినందనలు తెలిపారు.

© 2025 Bharath Samachar